విశాలాంధ్ర సాహితీ స్రవంతి

ఎందుకు పుట్టావ్ పాపాయ్- ఎందుకు పుట్టావ్?

— 'సీ తా రా'

ఎందుకు పుట్టావ్ పాపాయీ
నువ్వెందుకు పుట్టావ్ -
పుట్టక పుట్టక మా లోకంలోనే
ఎందుకు పుట్టావు ? -
మా లోకంలో మేమే రోజుకు
ఎన్నో సార్లు చస్తూ వుంటాం
యీ లోకంలో మేం ప్రతిక్షణం
జీవన్మరణాల సంధిలో
తన్నుకు తన్నుకు చస్తూవుంటాం -
ఈ జీవంలేని లోకంలో
శవంలాంటి మనుషుల మధ్యన
నువు మాత్ర మేం మనగలుగుతావ్

* * * *

బహుశ యిది స్వర్గమ్మనుకుని
భ్రమపడి వుంటావ్ -
కానీ -
ఈ ఎండిపోయిన గుండెల్లో
నీకు పాలుకూడా దొరకవు పాపా
పోతపాలు కూడా
ఏడుస్తూనే పోస్తూ వుంటాం -
రోజూ ఎన్నో సార్లు
నీ కడుపును బయటపడేస్తూంటాం-
నీ కోసం మేం అప్పుడప్పుడూ
వస్త్రాలు కూడ పరుచుకుంటుంటాం
ఎందుకు పుట్టావ్ పాపాయీ
ఎందుకు పుట్టావ్

* * * *

మా లోకంలో మనిషి జాతిలో
రెండే రెండు తెగలున్నాయ్ -
మా సమాజంలో చాలా చాలా
తెగుళ్ళు వున్నాయ్ -
మా బతుకుల్లో ఎన్నెన్నో
పగుళ్ళు వున్నాయ్ -
మా లోకంలో వున్నది అద్దరి
నొక్కడు ఇద్దరి నొక్కడు
ఒకడున్నవాడు
మరోడు-లేనివాడు
మొదటి వాడి పని
దోచుకోవడం -
దీనవాడి రక్తాన్ని నల్లుల్లా
పీల్చుకోవడం -
ఎందుకు పుట్టావు పాపాయ్ -
యీ బీదా బిక్కీ లోకంలో
ఎందుకు పుట్టావ్ -

* * * *

నువ్వేదో భ్రమపడి
మేమేదో దేవతలమనుకొని
ఈ లోకానికి వచ్చుంటావ్ -
మేం కష్టపడి 'రెడ్ ట్రాంగిల్'
సృష్టించాం
'ఎటర్నల్ ట్రాంగిల్'ని రక్షించాం-
ఇప్పుడు యిక్కడ నిర్దాక్షిణ్యంగా
భ్రూణ హత్యల్ని జరుపుకుంటూ
లైసెన్స్‌డ్ మర్డరర్స్‌గా
మారిపోయేం -
ఎందుకు పుట్టావ్ పాపాయ్,
ఈ సిగ్గూ ఎగ్గూ లేని లోకాన
ఎందుకు పుట్టావ్ -

* * * *

మేం బ్లాక్ మార్కెట్‌చేస్తూవుంటాం-
రోజు కోరంగు మారుస్తూ
వుంటాం -
తడి గుడ్డలో గొంతులు కోస్తుంటాం-
ఎందుకు పుట్టావ్ పాపాయ్ -
ఈ నరహంతల లోకంలో
ఎందుకు పుట్టావ్ -

* * * *

మా లోకంలో ప్రజాస్వామ్యం వుంది
లేందంతా ప్రజా క్షేమమే
మా లోకంలో తాగుడు'లీగలైజైంది'
మా లోకంలో వాగుడు 'లీగలైజైంది'
మా లోకంలో వుడుపులు లేకుండా
నడవడం మొదలైంది
మేం పుట్టినందుకే ఏడ్చి కుళ్ళి
చస్తున్నాం - *
చావలేక, బతకలేక దారికోసం
చూస్తున్నాం -
ఎందుకు పుట్టావ్ పాపాయ్ -
ఎందుకు పుట్టావ్ ?
ఈ కాలుష్యపు లోకంలో
ఎందుకు పుట్టావ్ ?

చిన్న కథ

ఆ రచయిత్రిని నేనే!

—గుంటి పుండరీకాక్షయ్య

ఆ రోజు రామారావుకు ఆ వ్రతిక చూస్తూవుంటే ఎందుకో అనూహ్యమైన ఆనందం. సంతోషం అతనిలో ముసుకుంది ఆ వ్రతికలో అతని అభిమాన రచయిత్రి జ్యోత్స్న కథకు దీపావళి కథల పోటీల్లో మొదటి బహుమతి వచ్చింది. ఆ సంతోషవార్త అతనిని ఉక్కిరి బిక్కిరి చేసింది. ఆ బహుమతి తనకే వచ్చినట్లు భావించుకున్నాడు. మనసంతా విపులీకరించటానికి వీలులేని తీయని భావాలతో నిండిపోయి, నేత్రాలలో ఆశ్రుకణాలు నిల్చాయి అని ఆనందాశ్రువు. 'అది అభిమానంలోవున్న విశేషమేమో! లేకపోతే రచయిత్రి జ్యోత్స్న కూ, తనకూ వున్న అనుబంధమేమిటి?' అని మనసులో అనుకున్నాడు.

వ్రతిక లోపలి పేజీలో కథలు పోటీలో విజేతలైన రచయితల రచయిత్రుల ఫొటోల పరిచయం వున్నాయి మొదటగా ప్రథమ బహుమతి పొందిన జ్యోత్స్న ఫొటో అతని దృష్టిని ఆకట్టుకుంది. పరువంలోవున్న ప్రాయం ముఖమంతా విస్తరించిన నేత్రాలు అనేక్షణాల చిరరికంటూ దిద్దిన కాటుక రేఖలు, సన్నని నవ్వు హృదయగతమవు పెలుతుతులాగా, చిరుగర్వం-ముఖంలో ప్రస్ఫుటించే స్నేహితం ఆ ఫొటో చూస్తున్న కొద్ది నిమిషాలూ అతని మానసవీధిలో రంగు రంగుల యింద్రధనుస్సులు వెల్లి విరిశాయి. గుండెల్లో నుంచి వెలువడిన ఏదో మధురమైన భావన అతని పెదాల అంచున చిరునవ్వు రూపంలో నర్తించింది. సుగంధ పరిమళాలు గుబాళించే నందనోద్యానంలో విహరించినట్లు. ఏదో ఉన్నత గిరిశృంగంపై నిలబడి, చుట్టూ కనిపించే రమణీయ ప్రకృతిని ఆవలోకించినట్లు మనసు పూహ లోకంలో తేలిపోయింది.

ఫొటో నుంచి చూపును మరలించి ఆమె జీవిత పరిచయంలోకి వెళ్ళిపోయాడు. "నా నివాసం శ్రీకాకుళం. ఆంధ్రా యూనివర్సిటీలో ఎం. ఏ. చదివాను, అవివాహితను. ప్రస్తుతం నవలలు, కథలు రాయటం నా హవీ కట్టుం కానుకులు లేని వివాహాలు. వర్ణాంతర వివాహాలు, స్వార్థం, సంకుచిత్వం నుంచి దూరమైన నవసమాజ నిర్మాణం నా ఆశయాలు శరత్. ప్రేమ్‌చంద్ రచనలన్నా, వారి స్త్రీ పాత్రలన్నా నాకెంతో యిష్టం." ఆమె స్వీయ పరిచయం అతనిని బాగా ఆకట్టుకుంది. ఇంత చిన్న వయసులో నే ప్రముఖ రచయిత్రిగా పాఠకుల హృదయ సీమలలో పీఠం వేసుకున్న ఆమెను మనసులోనే అభినందించాడు,

కేవలం మనసులోనే అభినందిస్తే ప్రయోజనం లేదనుకున్నాడు. ఆవిడ కథ చదివినే టప్పుడు తన మనసులో కలిగిన సంచలనం. అనుభూతి వ్యక్తం చేయాలంటే ఆవికకు స్వయంగా వుత్తరం రాస్తేనే బాగుంటుందని అనుకున్నాడు.

జ్యోత్స్నా గారికి

మీ దీపావళి కథ మొదటి బహుమతి గెల్చుకున్న సందర్భంగా నా హృదయ పూర్వక అభినందనలు. మీకథ చదివిన తరువాత యీ మాటలు మనసులో దాచలేకమీకు రాస్తున్నాను.

మీ బహుమతి కథ నాకు చాల బాగా నచ్చింది బాగా వచ్చిందని ఒక మాట అనేసి వూరుకుంటే మీ కథకు అన్యాయం చేసినవాడినే అవుతాను, కనుక ఎలా వచ్చిందో తెలియ చేయటం సముచిత మనుకుంటాను

మీరుతీసుకున్న కథావస్తువు మధ్య తరగతి కుటుంబానికి వాస్తవ చిత్రణ. మధ్య తరగతి ప్రజలు యీ నాడు కేవలం మిథ్యా గౌరవాల కోసం. ఆడంబరాలకోసం తమకు వున్నా - లేక పోయినా ఆపూట తిన్నా. తినకపోయినా మీకాలకు సంబంధంగానే జీవితాన్ని గడుపుకున్నారు. వారి జీవితంలోవుండే విషాదాన్ని. బావని, కష్టాల్ని-బహు సున్నితంగా. నేర్పుగా మీ కథలో రూపకల్పనచేశారు. ఈనాటి సగటు మధ్యతరగతి కుటుంబానికి మీకథ ధాయా చిత్రం. ఇలాంటి ఆడంబరాలకు పోయి ఎన్నో కుటుంబాలు నేడు కూడు గుడ్డకు మొఖము వాచిపోతున్నాయి. అలాంటి వారికి మీకథ కనువిప్పు కాగలిగితే హర్షదాయకమే.

మీ కథలో ఆనాటి రామయ్య యీడొచ్చిన కూతురిని ఒడ్డున పెట్టుకుని, ఆ అమ్మాయికి పెళ్ళి చేసే ప్రయత్నంలో తనకు తాహతు లేక పోయినా డాక్టర్లు, యింజనీర్లు, ఆఫీసర్ల కోసం వెదుకుతూ వాళ్ళకు తన కూతురిని కట్టి బెట్టాలని చేసే ప్రయత్నాలు చూస్తూవుంటే ఆలాంటి దానికి రామయ్యలు నేటికి సంతంలో అరుదేమీ కాదు. ఆ పాత్ర నాకెంతో నచ్చింది

ఇలా మీ కథలో వున్న మెరిట్సు రాసుకుంటూ పోతే నేను రాసే వుత్తరమే ఓ కథంత అవుతుంది

మీ కథలో మెరిట్సుతో పాటు డిమెరిట్సు కూడా లేకపోలేదు. దానికిరామయ్య కూతురు దానకి, తనతండ్రి తన కోసం సంబంధాలు వెతికేటప్పుడు బాహాటకు మించిన సంబంధాలు తండ్రి చూస్తున్నాడని తెలిసినూడ, ఆ పాత్ర నిర్లిప్తంగా వూరుకోవటం కథాగమనానికి ఆటంకము లేకపోయినా ఔచిత్యానికి భంగమనే భావిస్తాను ఆ పాత్రచేత తనకు తగ్గ సంబంధమే చూడమని, తన బాగుకోసం తండ్రి కష్టాలపాలు కావద్దని హెచ్చరించే రైలాగ్సు కనీసం రెండు, మూడు చెప్పించి బాగుండేది

ఏది ఏమైనా మీ కథ ప్రథమ బహుమానానికి అర్హమైందేనని భావిస్తున్నాను మీకు పుష్కల భవిష్యత్తు వుంది. రచనా శైలంలో హృదయం లాంటి మీకలం బంగారు వంటిది నందీంచగలదని ఆశాంశిస్తున్నాను.

నెలవు,
ఎన్నటికి మిమ్మల్ని అభిమానించే,
రామారావు

రామారావు ఆంధ్రా యూనివర్సిటీలో ఎం. ఏ. పట్టా పుచ్చుకున్నాడు. తెలుగు సాహిత్యమంటే మొదటినుంచి అభిమానం వుండటంవల్ల తెలుగు ప్రత్యేక విషయంగా తీసుకుని, యం. ఏ. లో మొదటి క్లాసు సాధించాడు, ఎప్పుడూ సాహిత్య గ్రంథాలు, విమర్శనాత్మక గ్రంథాలు చదువుతుండేవాడు. కాలేజీ లెక్చరర్‌గా చేరటంలో విద్యార్థుల అదరాభిమానాలు సాధించటానికి నిరంతరం సాహిత్య సాగరాన్ని మథిస్తూ వుండేవాడు. ఆ సాగరంలో జనించిన అమృతాన్ని విద్యార్థులకు పంచిపెట్టేవాడు. వారాని సినిమా చూడడం. నలుగురితో విద్యాపాటి మాట్లాడుకుంటూ నాలుగురోడ్లు తిరగడం- ఇవి సంగ్రహంగా అతని దైనందిన కార్యక్రమాలు

ఒకరోజు మిత్రుడు వేణు అతనిదగ్గరకు వచ్చాడు అప్పుడతను కళాపూర్ణోదయాన్ని దీక్షగా పరిస్తూన్నాడు కలకాపిడి, మృగేంద్ర హనన, మాయాపిడ్డుడు పాత్రలలో శాడత్యం చెందుతూ వున్నాడు

వేణు కబుర్లుమొదలెట్టాడు రామారావుకు చిరాకు వేసింది, అయినా మాటలలో ఎక్కడా తనచికాకునివింపకుండా మాట్లాడుతూనే వున్నాడు "ఏరా! ఎప్పుడూ ఆ సాహిత్య గ్రంథాలేనా కాస్త యీ వ్రతికలుకూడా చదవవోయ్" అంటూ ఓ వారవ్రతిక యిచ్చి అందులో రచయిత్రి జ్యోత్స్న కథ చదవమని మరీ మరీ పోరాడు.

ఆరోజు ఆదివారం కావటం మూలాన కళాపూర్ణోదయంలో కొంత భాగం వూర్తిచేసి ఆ వ్రతికలో పేజీలు తిప్పసాగాడు. 'కాదు చీకట్లో కాంతి వుంటాడు' అనే జ్యోత్స్న రాసిన కథ అతనిని ఎంతగానో ఆకట్టుకుంది 'అజ్ఞానం, అవిద్య, మూఢ విశ్వాసం నెలకొన్న యీ సమాజాన్ని నడిపించాలంటే స్వార్థాన్ని విడనాడి కొందరైనా ముందుకు వస్తే సమాజం పురోగమిస్తుంది' అనేదే ఆకథలో సందేశం చీకటినిండినసమాజాన్ని ఆలాటి వారే వెలుగులవెలువలతో నింపుతారు. రచయిత్రి తన కథద్వారా ఆకాంక్షించినదదు. ఆ యితివృత్తంలోని బిగి, సమాజాన్ని తట్టి లేపే సందేశం. ఏకాటికైనా సమాజం కాడు చీకట్లనుంచి కాంతి పథం వైపు నడువగలదనే రచయిత్రి ఆకాంక్ష రామారావు నాకర్షించాయి.

ఆ కథ చదివిన దగ్గరనుండీ కథలంటే అతనిలో నెలకొన్న వైముఖ్యంతొలగిపోయి కథలు చదవాలనే బలమైనకాంక్ష బయలుదేరింది. అప్పటినుంచి జ్యోత్స్న అతని అభిమాన రచయిత్రి అయింది అతడు జ్యోత్స్న రాసిన కథలు ఎన్నో చదివాడు. ఆవిడ నవలలుకొని వ్యంత గ్రంథాలయంలో చదివి పరచుకున్నాడు.

క్రమక్రమంగా జ్యోత్స్న అతనిహృదయ పీఠంలో పాటు చేసుకుంది. ఆమె కథలు అతనిని ఏవేవో తీరాలు వయలించ జేసేవి జ్యోత్స్న ఆ పేరు తలచుకుంటేనే అతని గుండె పొంగిపోతుంది. మనసు నెమ్మదేసలు పురకలు వెస్తుంది. వర్షాకాల మేఘాన్ని చూచిన నెమిలిలా నర్తిస్తుంది. పాల ప్రవాహంలా వెన్నెలవెన్నెల్లో నడుచునపుడు మిన మినలతో జ్యోత్సల్లా వెలిగేనేత్ర యుగ్మంతో జ్యోత్స్న- ఆవిడకు చేయవగతనను సినిమాలో జమునను యక్షీ రామారావు వెనుకనుంచి అకుకున్నట్టుగా - అతని మనసంతా తీయని వూహలతో నర్తించేది. 'అందమైన కథలు రాసి, పాఠకుల హృదయంలో అందమైన జ్ఞాపకాన్ని మిగిల్చే అవిద చాలా అందంగా వుండి వుంటుంది' అనుకున్నాడు.

వరుసగా జ్యోత్స్న కథలు చదువుతూ వుంటే అతనిలో ఏదో జిజ్ఞాస కలిగింది. ఆవిడతో పరిచయం అతని మనసు కోరుకుంటోంది. కాలేజీ జీవితంలో మిగుల్చుకున్న జ్ఞాపకాలు గాతలేమీ అతని మస్తిష్కంలో లేవు. కనీసం ఏ అమ్మాయితోను ఆరోజుల్లో చదువుగా వ్రవర్తించలేదు అందుకే మనసెందుకో ఏదో కుక్క లాగుతోంది ప్రయత్నం చేయమని ఏదో అవ్యక్త శక్తి అతని వెన్నుతట్టుతోంది 'సాహసే లక్ష్మీ' ఏదో సినిమాలో చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి

కలం తీసుకున్నాడు.

రచయిత్రి జ్యోత్స్నా గారికి

మిమ్మల్ని నేను వర్షనల్‌గా చూడకపోయినా, మీ కథలు నన్నుబాగా ఆకట్టు

(మిగతా 4 వ పేజీలో)

మనోల్లాసం

సిం॥ లిం॥ చేసిన పొదుపు!

శ్రీ సింగరాజు లింగరాజు వ్యాపారం మీద పట్నం వెళ్ళాడు, పడుకున్న లాభసాటిగా అమ్మాడు, తన భార్యకు "పడుకు లాభసాటిగా అమ్ముడైంది, శుక్రవారం నాటికి మన ఊరు తేలుకుంటాను. నీ సిం॥ లిం॥" అని టెలిగ్రాం యిద్దామనుకున్నాడు

తీరా ఆ టెలిగ్రాం వంక చూసే సరికి, చాలా ఖర్చవుతుందేమోననిపించిందతనికి.

నా పేరం ఎప్పుడో లాభసాటిగానే అవుతుందని నా భార్యకి తెలియదా అనుకుని ఆ మాటలు కొట్టేశాడు. దానితో, టెలిగ్రాం "శుక్రవారం సాయంత్రం వస్తున్నాను. నీ సిం॥ లిం॥" అని మిగిలింది

మన ఊరుకు తిరిగి రాక మరెక్కడికి కెళ్తాను? అదీ అనవసరమే అనుకున్నాడు. శుక్రవారం యింటి కెళ్ళి అక్కడే ఉట్టిట్టుకొని ఊరేగుతానా అనుకున్నాడు. ఆ మాటలన్నీ తీసేసే సరికి "నీ సిం॥ లిం॥" అని మాత్రం మిగిలింది. నీ చాదీసని, యిన్నేళ్ళు కాపురం చేశాక, యిప్పుడు మళ్ళీ ఆవిడగారితో చెప్పుకోవాలా ఏమిటి? అని ఆ మాటలు కూడా కొట్టేసి, టెలిగ్రామ్ పాలాన్ని ముక్కలు ముక్కలుగా చింపి, చెత్తబుట్టలో పారేసి, పోస్టాఫీసు నుండి తిరిగి వచ్చాడు.

* * * * *

పోయిన అవకాశం!

రోడ్డు పక్క నిలబడి ఓ కుర్రాడు ఎక్కెక్కి ఏడుస్తున్నాడు దోవనపోయే దానయ్య "ఎందుకు బాబూ, ఏడుస్తున్నావ్?" అని ఎక్కించాడు

"మా అమ్మ యిచ్చిన పదిపైసలు పోయింది"

"ఏడవకు ఇదిగో యీ పదిపైసలు తీసుకో".

కుర్రాడు ఆ పదిపైసలు తీసుకొని మరింత ఉగ్రంగా ఏడవసాగాడు

"మళ్ళీ ఏడుస్తావెందుకు?"

"ఎందుకేమిటండీ, మా అమ్మ యిచ్చిన 10 పైసలూ పోకపోయిఉంటే నా దగ్గర యిప్పుడు 20 పైసలుండేవికదా!" అని జవాబిచ్చాడా కుర్రాడు.

* * * * *

సిం॥ లిం॥ అల్ప సంతోషం

సింగరాజు లింగరాజు తన భార్యను డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళి అవిడకు టాన్సిల్స్ ఆపరేషను చెయ్యాల్సిందిగా కోరాడు.

"మీ ఆవిడ చిన్నతనంలో చెయ్యాల్సిన ఆపరేషనది చాలా ముదరపెట్టేశారు" అని డాక్టరు తల్లగా చీవాట్లుపెట్టాడు.

"విషంగానా? ఆ విషయం ముందేచెప్పి, నాకు మేలుచేశారు. అలాఅయితే యీ బిల్లును మా మామగారికే నేడుగా పంపండి" అన్నాడు సిం॥ లిం॥.

* * * * *

ఏది ఏం చేస్తోంది!

చిత్తుగా త్రాగిన ఒక భర్త తెల్లవారుజామున తూలిపోతూ తూలిపోతూ మెట్లెక్కుతున్నాడు.

అతని భార్య మండిపడుతూ "గడియారంవంక చూశావా? ఏం చెప్తోందని?" అని నిగ్గదీసింది.

"గడియారం. గడియారంకదూ! ఏం. చెప్తుంది? 'టిక్' అంటుందంటే, ఆవు ఏమంటుంది? 'మే, మే!' అంటుంది. పిల్లో పిల్లి 'మ్యావ్, మ్యావ్' అంటుంది, పెద్ద ఎలుగుబంటి ఏమంటుంది! 'వఫ్ - వఫ్ - వఫ్!' అంటుంది" అన్నాడు త్రాగుబోతు భర్త మాంచి హుషారుగా.

సమర్పణ: ఉమారాజ్

ఆధునిక ఆంధ్ర సాహిత్యంలో హాస్యం

ఆధునిక తెలుగు సాహిత్యంలో హాస్యానికి ఉన్న ప్రాముఖ్యత శృంగారానికి. కడుపుకి మినహాయిస్తే మరే రసానికీ లేదంటే అతిశయోక్తికాదు,

తెలుగు దేశంలో కర్తీలేని నిర్మలమైన, రసవిహీనం లాంటి హాస్యం సంతొమ్మిదవ శతాబ్దం చివరి భాగంలో పుట్టి ఇరవైయవ శతాబ్దంలో రూపురేఖలు దిద్దుకుంది.

సాహిత్య చరిత్రకారు తెనాలి రామకృష్ణుడు, కవిదోడన్నలు వంటి ఎందరో కవివరేణ్యులు చేసిన రచనలు. హాస్యం మినహాయిస్తే మరే రసాన్నైనా ఈ ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు పాఠకులకి అందించగలరు.

హాస్యానికి మోటు సరసానికి, హాస్యానికి వెకిలి చేష్టలకి, హాస్యానికి వచ్చి శృంగారానికీ, హాస్యానికి పెద్ద పేరాంతానికి, హాస్యానికి అవహాస్యానికి సరిహద్దులు లేని కాలం అది.

హాస్య రచనలలో యితర రచనల కంటే ముందే ఆధునిక దృక్పథం జన్మించింది. కందుకూరి వీరేశలింగంగారు, చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు. పానుగంటి లక్ష్మీనరసింహంగారు చేసిన సంఘ సంస్కరణకి దోహదకారి అయిన రచనల్లో హాస్యం, వ్యంగ్య రచనల రూపంలో అణుశక్తిలా పని చేసింది.

ఆధునిక ఆంధ్ర సాహిత్య పితామహుడు, మహాకవి గురజాడ అప్పారావుగారి "కన్యాశుల్కం" నాటకంలో 'గిరీశం' పాత్రతో తెలుగుదేశంలో హాస్య రచనలకి నిజమైన యుగం మొదలైందని చెప్పవచ్చు.

సంఘంలోని దురాచారాలను ఖండించడానికి, సంఘంలోని కుళ్ళును బయట పెట్టడానికి హాస్యానికి వున్న బలం ఋజువైంది

ఇరవయ్యవ శతాబ్దం ప్రారంభంనుంచి, మనకి స్వాతంత్ర్యం వచ్చేవరకూ సాహిత్యములో హాస్య రచనలు దాదాపు ఒకే యితివృత్తంతో, ఒకే పద్ధతిలో నడిచాయి. ముణి మాణిక్యం నరసింహారావుగారి 'కాంతం కథలు' మధ్యతరగతి కుటుంబాలలోని తంతిదారలు, స్వల్పసుఖాలు, అదారాలు అలవాట్లు, భయాలు భక్తులు ఆధారంగా హాస్యాన్ని అందించాయి. భమిడిపాటి కామేశ్వరరావుగారి నాటికలు, నాటకాలు, వ్యాసాలు బహువంతుడు దృక్పథంనించే సమాజాన్ని పరిశీలించి హాస్యాన్ని వండించాయి, మొక్కపాటి నరసింహశాస్త్రిగారి 'బారిష్టర్ పార్వతీశం' గిరీశం తదువాత తెలుగు సాహిత్యంలో అంతటి స్థానాన్ని గడించాడు.

'కన్యాశుల్కం' తదువాత, హాస్య కంటే శైలిలో హాస్యం ధ్వనించడం ప్రధానమైన నాటికలు ప్రాసినికీర్తి శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ సాహిత్యవారసుడుగా ఆయన వాఙ్మయ "దంత వేదాంతం" మొయ్య నవరసాలకి పైగా పూర్తిచేసి ఆంధ్ర దేశాన్ని అలరించింది కొప్పరపు సుబ్బారావుగారి 'అల్లీ ముతా', కొల్లిపాటి గంగాధరరావుగారి "ఇంగారు సంకెళ్ళు", "తెలుగు కోపం", యిత్యాది నాటికలు. రావి కొండలరావుగారి "శుక్రపిల్ల దొరికింది" "నాలుగిళ్ళచావిడి" యిత్యాదీ రచనలు ఆంధ్ర నాటక రంగంలో ఆశేష ప్రజల అభిమానాన్ని సంపాదించాయి హాస్యాన్ని వ్యంగ్యంగా పలికి ఆయుదంగా మార్చి అభ్యుదయ ఉద్యమ నందేశాన్ని బలంగా, సూటిగా ప్రేక్షకుల గుండెల్లో గుచ్చి చూసే కొట్టిన నాటకాలని ఆచార్య ఆత్రేయగారు వ్రాస్తారు. శ్రీ ఎన్. ఆర్. నంది.

శ్రీశిష్టాజగన్నాథం

శ్రీ గొల్లపూడి మారుతీరావు శ్రీ బెల్లంకొండ రామదాసు వ్రాసిన నాటకాలలో ఏకాంకిలలో హాస్యం వ్యంగ్యం బలమైన శక్తులుగా ఎన్నడూ వదిలేస్తూ వుంటాయి

వ్యంగ్యంది, హాస్యాన్ని విడదీయకపోతే కథారచయితలలో వ్యంగ్యంతో అద్భుతమైన పరిజ్ఞాన్ని సాధించిన రచయితలలో ఇటీవల శ్రీ రాదగొండ విశ్వనాథశాస్త్రి దీనాదేవి ముఖ్యులు. కథారచన సంవిధానంలోనిమగ్నమైన పద్ధతిలో వీరు వ్యంగాన్ని హాస్యాన్ని కలిసి, అతితర సాత్యమైన, అమూల్యమైన రచనలు చేశారు. హాస్యాన్ని విశదీకరణంగా ప్రయోగించే యితర రచయితలు శ్రీ అవసరాల రామకృష్ణారావు. శ్రీ నాకాటి పాండురంగారావు, డిటెక్టివ్ కథలకి పాత్రధారులుగా శ్రీ కొడవటిగంటి కుటుంబరావు టి. వి. శంకరం" అనే మారుపేరుతో డిటెక్టివ్ కేయస్ కథలు అద్భుతంగా వ్రాశారు శ్రీ పురాణ సుబ్రహ్మణ్యం శర్మ పురాణ, నీర అనే మారు పేరుతో "ఆంధ్రజ్యోతి" వార పత్రికలో వ్యాసవరంగా "ఇల్లాలి ముచ్చట్లు" ఆశేష ప్రజలని ఆకర్షించి. ఆనందింప జేశాయి. (జేస్తున్నాయి).

తెలుగుదేశంలో స్వాతంత్ర్యానంతరం హాస్య రచనలు పరిశీలిస్తే ఒక ప్రధానమైన మార్పు కనిపిస్తుంది. అదే - యితివృత్తంలో హాస్యరచనలలో శ్రీ ముళ్ళపూడి వెంకట రమణతో ఒక నూతన శకం ప్రారంభమైంది, ఎన్ని విధాల ఎన్నిరకాల ఎన్నిరోజుల ఎన్ని ఎన్ని పద్ధతులలో హాస్యాన్ని సృష్టించ వచ్చో ఆయనకే తెలుసు. ఒకే ఒక్కవాక్యంలో రెండుసార్లు నవ్వించే శక్తి ఆయన కలాన్నిశే వుంది. ఆంగ్లంలో షుడ్‌హాస్, దెరోమ్ కెజెరోమ్ యిత్యాది రచయితలని శ్రీ ముళ్ళపూడి అనుకరిస్తున్నారని విమర్శకులు కొట్టిపారెయ్యవచ్చుకాని ఆంధ్రదేశంలో తెలుగు నుడి కారంతో, తెలుగు భాషని ఆంగ్ల భాషలో అద్భుతంగా అన్వయించి ప్రతి పదుచు గుండెలో వగలు చలరించే హాస్యాన్ని ప్రతి పదుచు గుండె రాతి నవనరించే హాస్యాన్ని ఒక్క అరడజను పుస్తకాలలో వ్రాసేసి సినిమా రంగానికి రిటైరయి పోయినకీర్తి శ్రీ ముళ్ళపూడి వెంకటరమణకే దక్కుతుంది వదనంలో శ్రీ ముళ్ళపూడి హాస్య రచనలు తీసుకొచ్చిన విప్లవం గాఢతమైనది, అపురూపమైనది. ఏ రచనలోనైనా ఆయన ముద్ర సుస్పష్టంగా తెలిసిపోతుంది "ఇద్దరమ్మాయిలా - ముగ్గురబ్బాయిలా"లో "బాంబుల్ ప్రేమ వ్యవహారాలు "ఋణానందలహరి"లో అప్పులు చేయకుల్లు తత్సంబంధమైన అగచాట్లు విక్రమార్కుడి మాయ్క సింహాసనంలో తనదైన చిత్ర పరిక్రమ పద్మగ్నవ్యరూప. రాజకీయ భేతాళ పంచవింశతిలో రాజకీయాల విశ్వరూపం ఈ విధంగా ఆధునిక ఆంధ్రదేశ సాంఘిక చరిత్రని హాస్యరసంలో సంపుటాలుగా. వ్రాసి తన తూనాన్ని తన కలంలో పునీతం చేశారు. ముళ్ళపూడి శైలి ఎంతగా తోటి రచయితలని ప్రభావితం చేసిందంటే శ్రీ శ్రీ, ఆరుద్ర, కొడవటిగంటి మొదలైన వారి రచనలలో కూడా ముళ్ళపూడి 'మార్కు' ప్రయోగాలు చాలా కనిపిస్తాయి

పాశ్చాత్య దేశాలలో "టు కిల్ ఎ జోక్ ఈజ్ నాట్ ఎ జోక్" అనే సూక్తిప్రకారం హాస్యాన్ని మొదటినించే ఒక సీరియస్ దృష్టితో పెంపొందిస్తున్నారు. హాస్యాన్ని బ్రతికి, విట్, హ్యూమర్ సర్కసమ్ అంటూ రకరకాల పేర్లు పెట్టి విభాగాలుచేసి పరిశీలిస్తున్నారు. ఇంగ్లాండులో 'పంచ్' అమెరికాలో 'న్యూయార్కర్' మరదేశంలో కంటర్‌పీక్లీ యిత్యాది పత్రికలు సంపూర్ణంగా హాస్యానికి అంకితమైపోయి, వారం వారం లక్షలాది పాఠకులని రంజిస్తున్నాయి. ఈ విధంగా ఈ నాడు మన తెలుగులోకూడా 'నవ్వులు-నవ్వులు', కార్టూన్లు, 'చిత్రగుప్త' 'బుడుగు' అనే పేర్లతో పత్రికలు వెలువడు తున్నా శృంగారానికి చేస్తున్న సేవ, హాస్యానికి చేస్తున్నట్టు తోచదు

ఇరవయ్యవ శతాబ్దంలో సాంకేతిక పురోభివృద్ధివలన పత్రికల సంఖ్యపెరగడమేగాక ప్రమంచాలు పెరిగాయి. రేడియో సినిమా వంటివంటి టెలివిజన్ ఇంకా మన మధ్యకి రాలేదు) పత్రికలలో కథలు, వ్యాసాలుగాక కేవలం 'వ్యాఖ్యాన' వ్రాస్తూగొప్ప పేరుని గడించిన వారిలో హాస్యరచయిత శ్రీ తురగా కృష్ణమోహన రావు ముఖ్యులు 'శ్రవణ్' అనే కలం పేరుతో ఆంధ్రపత్రికలో రాజకీయ కబుర్లు వ్రాస్తూ సంవత్సరాన్నిచెప్పారు. స్వాతంత్ర్యానంతరం తెలుగు సాహిత్యంలో వెలసిన హాస్యపాత్రలు శ్రీ ముళ్ళపూడి సృష్టించిన అప్పారావు. బుడుగు, శ్రీ నందూరి పార్థసారథి సృష్టించిన "రాంబాబు". తెలంగాణా 'తెలుగు'లో అద్భుత చాతుర్యంతో శ్రీ ఎమ్. ఎల్. పరి 'ఆంధ్రపత్రికలో కొన్ని కథలు వ్రాసారు. వీరుగాక శ్రీ పువ్వాడ పూర్ణానందం, శ్రీ తంబు ఎం. వి, రమణమూర్తి వినోద హాస్యకథలువ్రాసారు సాహిత్యంలో యితర శాఖలలో విశేష కృషి చేసిన కవులు, రచయితలు చిల్లరగా ఒకటి రెండు హాస్య ప్రధానమైన రచనలు చేయడం మామూలే, శ్రీ తరం ప్రాసినదే తరశీకుడు, శ్రీ విశ్వనాథ సత్యనారాయణ "విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు' దేవులపల్లి కృష్ణశాస్త్రి "వేమన పద్యాలు" ఉదాహరణలు

ఇరవయ్యవ శతాబ్దంలో పుట్టిన ప్రక్రియ కార్టూన్ - అంటే వ్యంగ్యచిత్రం. ఈ ప్రక్రియలో మొట్ట మొదటి తెలుగు గడ్డమీద కృషి చేసింది శ్రీ॥ శేం॥ త్రిశెట్టి రామారావు ఈ నాడు ఈ ప్రక్రియలో చిత్రకారుడు శ్రీ బాపు (అసలు పేరు శ్రీ పత్తిపాటి లక్ష్మీ నారాయణ) తెచ్చిన విప్లవం సాహిత్యానికి ఎంతగా దోహదకారి అయిందో వివరించ నవసంలేదు

శ్రీ బాపు ప్రత్యేకంగా హాస్యానికి చేసిన అమూల్య సేవ ఆయన వేసిన అసంఖ్యాక కార్టూన్ చిత్రాలు. 'ఇంగారం సింగారం' అనే బొమ్మల సీరియల్. "మనవాళ్ళు' అనే శీర్షిక క్రింద ('టైమ్స్ ఆఫ్ ఇండియా" పత్రికలో ఆర్. కె లక్ష్మణ్ ప్రతిదినం వేసే కార్టూన్ బాణీలో) ఆంధ్రపత్రిక దినపత్రికలో వేసిన చిత్రాలు ముఖ్యమైనవి ఇవిగాక 'బుడుగు' అనే పేరుతో కొన్ని స్ట్రాయిప్ కార్టూన్స్ కూడా వేశారు. "మనవాళ్ళు..." అనే శీర్షిక, 'కన్యాశుల్కం'లో గిరీశం డైలాగు మనవాళ్ళు పట్టి వెధవాయిలోయీ! అన్న మాటలవల్ల ఇన్‌స్పెయిర్ అయి పెట్టినా శీర్షిక అని ఆయన అంటారు. ఈ పద్ధతిలో శ్రీ పిల్లా సుబ్బారావు శ్రీ బుజ్జాయి కూడా కార్టూన్స్‌వేశారు, శ్రీ బుజ్జాయి శ్రీ సత్యమూర్తి సృష్టించిన పాత్రలు దుంబ చదువు బ్రాలు మరపురాని హాస్యపాత్రలు.

ఆంధ్ర సాహిత్యంలో కవిత్వంలో వచ్చిన విప్లవం, మార్పులు మరే శాఖలోనూ రాలేదు,

ఈ మార్పులలో భావకవిత్వ ఉద్యమంలో శృంగారంతోబాటు, హాస్యానికి. అభ్యుదయ కవితోద్యమంలో కరుణతో పాటు హాస్యానికి ప్రాముఖ్యత పెరిగింది. శ్రీ శ్రీ గారి 'మూడు యాభైలు' పుస్తకంలోని సిరి సిరి మువ్వ శతకము, విమర్శకులు, ప్రాసక్రీడలు, అడుగ్రగారి యింటింట వద్యాలు, కూసమ్మ వదాలు, పట్నానీ, గజ్జల మల్లారెడ్డి, బాలగంగాధరతిలక్ తదితర కవులరచనలు హాస్యాన్ని వ్యంగాన్ని బలంగా ప్రయోగించాయి.

అయినా యింత కృషి జరిగినా, "అరవ దేశంలో అనంద వికటన్" లా తెలుగులో చిత్రాలు

మన చరిత్ర - (3)

ఆర్యుల రాక - విస్తరణ

ఆర్యులు అనువదం కాలక్రమేణ జాతి పరంగా అన్వయం పొందినా, మొదట్లో అది భాషాపరంగానే ఏర్పడ్డది జాతిపరంగా కాదు. మాక్స్‌ముల్లర్ ఇలా అంటాడు.

"శాస్త్రీయంగా ఆలోచిస్తే ఆర్య అను పదం జాతిపరంగా ఏ మాత్రం వర్తించదు అది ఒక భాషను, కేవలం భాషకు మాత్రమే పరిమితమైంది'

యూరప్‌లోని గ్రీక్, లాటిన్, సెల్టిక్ భాషలకు సంస్కృతానికి దగ్గర సంబంధమున్నదని మొదటి సారిగా పేలిస్తో నపెటి అను పండితుడు (1580 88) నిరూపించాడు పెళ్లు యూరోపియన్ భాషలకు సంస్కృతం మాతృభాష. ఆర్యుల అదిమ నివాసం ఏది అనేదర్పకు ఎంతోఉపయోగపడే అంశంఇది

ఆర్యుల ఆదిమనివాసం భారతదేశం కాదు అని చెప్పేందుకు బలమైన కారణం ఆర్య భాషలకు, ద్రావిడభాషలకు గల మౌలికమైన వ్యత్యాసం సంస్కృతభాషకు, ఇరానియన్ భాషకు మౌలికమైన సంబంధమూ ఈ రెండు దేశస్థులు మొదట ఒక కూడలి నుండి బయలుదేరారని నిరూపించే అంశం ఇది.

ఇండియా - ఇరాన్

ఆర్యుల మొదటి గ్రంథం ఋగ్వేదం. ఇరానియన్‌ల మొదటి గ్రంథం అవేస్తా ఈ రెంటిలో దేవతల సామ్యమూ హెచ్చు. భాషా సామ్యం మరీ హెచ్చు అప్ అంటే రెండు భాషలలోనూ, నీరు అనే అర్థం, భూమి గిరి, వాత, ఏతర్, భ్రాతృ, నామన చయస్, అష్ట, దశ, ద్వాదశ - మొదలైన వన్నీ సంస్కృతంలోనూ, వర్వస్‌లోనూ సమానార్థకాలు.

హిరణ్యం, అరణ్యం, అయస్, ఆయన, రథ, అశ్వ అశ్వ, అస్, గౌ, గా, ఉష్ట్ర, ఉష్ట్ర కృషి, కర్షి—

దక్షిణ రష్యాలోని తజికిస్థాన్‌లో వాడు కరోవున్న భాషకు, సంస్కృతానికి చాలా పోలికలున్నాయి సంస్కృతంలో అస్, తజిక్‌లో అద్ బంది సిథార్, సిదర్ బంది, భార్య, బరోదర్ గామారింది అందర్ అందర్ బంది

ఇక దేవతల సామ్యం చూడాం. మిత్ర అర్యులకు, ఇరానియన్‌లకు దైవం, మిత్ర అంటే వైదిక భాషలో సూర్యుడు వాయువు, వరుణుడు - రెండు మతాల్లో కనిపిస్తాడు

వైదిక పరిభాషలో సోమం, ఇరానియన్ భాషలో హోమంబంది యజ్ఞంలో హోమం చేయటం, సోమరసం త్రాగటం - ఉభయ మతాల్లోని సామాన్య కర్మ

ఆర్యుల ఆదిమనివాసం ఉత్తర ధ్రువ ప్రాంతమని తిలక్ వాదన ఋగ్వేదంలోని ఉగోళ సమాచారాన్ని ఆధారం చేసుకుని తిలక్ ఈ నిర్ధయానికి వచ్చారు.

మధ్య ఆసియాలో వోలగానదీ తీరంలో తజికిస్థాన్, కజకిస్థాన్ ప్రాంతాలలో ఇటీవల విస్తారంగా ఎరిశోధనలు జరిగాయి అనేకమైన త్రవ్వకాలలో పురాతన అవశేషాలు బయల్దేరాయి. వోలగాదీ తూర్పు ప్రాంతం నుండి కొన్ని తెగలు, నైఋతి దిశగా నడచి కాస్పియన్ నల్ల సముద్ర తీరాలకు చేరుకున్నాయి. వీరిలో బాలాయంది వర్గా, అఫ్ఘనిస్తాన్, తుర్కిస్తాన్, బెలూచిస్తాన్‌లకు వ్యాపించాయి ఇది ఒక వ్రస్తానం

ఇందులో నుండ చీలిన ఒక తెగ భారత దేశం వచ్చింది.

కొన్ని తెగలు ఉత్తరదిశగా నడచి ఎస్టోనియా లిథువేనియా లాట్వియా ప్రదేశాలకు వెళ్ళినట్లు బాలా లున్నాయి. లిథువేనియన్ భాష యూరపియన్ భాష లన్నిటికీ సంస్కృతానికి చాలా దగ్గర సంబంధమున్నభాష

క్రీ పూ 15-17శతాబ్దాలమధ్యప్రదేశమనియా నుండి పెద్దమొత్తున ఈతెగలకదలిక ప్రారంభమైంది.

మధ్య ఆసియా కుదురు

దక్షిణ కజక్ స్థాన్‌లోని ప్రాచీన సమాధులకు, వాయవ్య భారత్‌లోని స్వాత్ ప్రాంతంలోని ప్రాచీన సమాధులకు చాలా పోలికలు కనిపించాయి ఆ ప్రజలు ప్రధానంగా పశుపోషక వృత్తికి చెందినవారు అని కూడా రుజువౌతున్నది.

ఆర్యులు భారతదేశంలో ఎప్పుడు అడుగు పెట్టారు ?

హారప్ప శిథిలాలు బైటపడక పూర్వం ఒకవాదన ఉండేది క్రీ పూ 1500 ప్రాంతంలో ఆర్యులు భారతదేశానికి వచ్చారని. హరప్ప నాగరికత అను చుట్టం క్రీ పూ 2000 అని అంటున్నాయి. ఈ మధ్య వేయి సంవత్సరాల చరిత్ర ఏమైనట్లు. ఆర్యులు రాకపూర్వమే హరప్ప నాగరికత, దానంతటకదే ధ్వంసమైందా ?

ఆర్యుల సామాన్య విస్తరణ కాంక్షతో వచ్చినవారు కాదు బ్రతుకుతెరువుకోసం వచ్చినవారే. బతే అంతకు పూర్వమున్న ద్రావిడులకు, ఆర్యులకు ఘర్షణలే జరగలేదు అంతా సమన్వయ పూర్వకంగా జరిగిందనుకోవడం పొరపాటు

వేదాలలోని దైవారుల సంఘర్షణ త్రిపురాసుర సంహారం పురాణాలలోని గాథలకు అర్థమేమిటి? వీటిలో అతిశయోక్తు లెన్నివున్నా ఏదో ఒక ప్రాచీనమైన, దీర్ఘకాలిక ఘర్షణను ఇవి చిత్రిస్తున్నాయనే విషయంలో సందేహంలేకపోదా ?

కనుక వ్రస్తుతం లభించిన సమాచారాన్నంతా పోగుచేసి ఈ క్రింది నిర్ధయానికి రావచ్చు

ఆర్యుల రాక క్రీ॥పూ॥ 2500 2750 నాటికి ప్రారంభమైంది హారప్ప, మొహంజొదారో నాగరికతను నిర్మించిన ప్రజలతో వీరు ఘర్షణపడ్డారు అయితే సమన్వయమూ ఉంది మొదట్లో వచ్చిన ఆర్యులు కొంత కాలానికి పంజాబ్ ప్రాంతం దాటి గంగా నదీ లోయ చేరుకున్నారు. ఆ తర్వాత మరి కొన్ని తెగలు వచ్చాయి ముందు వచ్చిన తెగలకు, వెనుక వచ్చిన తెగలకు ఘర్షణలు జరిగాయి, అనగా ఆర్యులకు ఆర్యులకు ఘర్షణలు జరిగాయి, ఇలా సుమారొక వేయి సంవత్సరాల పాటు జరిగింది

నాటి నదులు

ఋగ్వేదంలోని వర్ణన లనుసరించి ఈ ప్రస్థాన విశేషాలను కొంత తెలుసుకోవచ్చు

ఋగ్వేదంలో నదీస్తుతి ఉంది అందులో పేర్కొన్న నదులు హెచ్చుభాగం సింధు నదీ ప్రాంతానికి చెందినవి ఆ విస్మృత గంగా యమునా, సరస్వతి, సరయూ నదులు వ్రస్తావన ఉంది

సరస్వతి నది ఎక్కడిది?

అలహాబాద్ త్రివేణీ సంగ్రామంలో సరస్వతి అంతర్వాహిని అని, గంగా, యమునలు రెండు కలవి మొత్తం మూడు నదులు అని చెబుతాయి ఇవిపోగా గౌరవంకొద్దీ కల్పించిన గాథ అవ్వనికాం కాదు సింధునదినే సరస్వతి అని ఆర్యులు వర్ణించినట్లు పెక్కుమంది చరిత్రకారుల భావన ఆ ప్రాచీన స్మృతిని గంగా తీరం చేరిన ఆర్యులు వదలుకోవటం ఇష్టంలేక అలహాబాద్‌లో సరస్వతి అంతర్వాహిని అన్నారు. అమోఘ్య సమీపంలో వర్తు ఆనాటిసరయూనది రామాయణంలోని సరయూనది వ్రస్తావన వుంది. ఋగ్వేదంలోని గోమతి, సింధుదికి ఉపనదిబర గోమల్ ఋగ్వేదంలోని సుమిద్ర, నేటి సర్దెక్ ఎసన్ నేటి బియాస్ ఎసిక్ని, ఈరావతి రావి ఆక్సు, నేటి చీనాబ్ ఆనాటి విత్స్త నేటి జీలం

ఈవిధంగా సంబాల్‌లోనివస్లైన్,బియాస్, రావి, చీనాబ్, జీలం నదులను చరిత్రకారులు గుర్తించారు

శ్రీ బలరామమూర్తి

రావి నదిఒడ్డున ఒక పెద్ద యుద్ధం జరిగినట్లు సుదాస్ అను చక్రవర్తి తన శత్రువులైన పదిమంది రాజులను నదికి ముంచివేసినట్లు ఋగ్వేదంలో వ్రస్తావనఉంది సుదాస్ భరతవంశస్థుడు పదిమంది రాజులు కూడా ఆర్యులే మొదట వచ్చిన భరత రాజులకు, తర్వాత వచ్చిన దశరాజులకు జరిగిన యుద్ధం ఇది ఆర్యులేగాక అనార్య తెగలు కూడా ఈయుద్ధంలోపాల్గొన్నారు భరతవంశం మొదటఆర్యులైనాగాని,యమునాప్రాంతంలో స్థిరపడి, ఆర్యేతరులను తరిమి ఇముడ్చుకున్నారు కనుక నమ్మికత ఆర్య తెగలకు కొత్తగా వచ్చిన ఆర్య తెగలకుజరిగిన ఘర్షణ ఇది. ఇందులో సమ్మిశ్రత తెగలే గెలిచాయి

సుదాస్ తరపున యక్ష నాయకుడు భేదా యుద్ధం చేశాడు

ఈ దేశానికి భారతదేశం అనే పేరు ఇచ్చిన భరత తెగకు చెందినవాడు సుదాస్. ఇతని పురోహితుడు మొదట విశ్వామిత్రుడు ఆతని అధ్వర్యాన సుదాస్ కొన్నియుద్ధాలు జయించాడు. ఆ తర్వాత విశ్వామిత్రుని తొలగించి వశిష్టుని పురోహితుడుగా నియమించాడు. వశిష్టుడు దశరాజుల యుద్ధంలో విజయం సాధించిపెట్టాడు

వశిష్ట,విశ్వామిత్రవైరం

సుదాస్ తండ్రి దివోదాస్, తనను వదలి నుండి తొలగించినందుకు కసితో దశ రాజులను ఏకంచేసి విశ్వామిత్రుడు వారికి పురోహితుడై సుదాస్ పై దాడెత్తాడు. ఈ నది తెగల ఇవి

పురు, యదు తుర్వస, అను, ద్రుహ్యు అలిన పక్త భలానా, శివ, విషాణిన్.

కాలక్రమేణ ఈ తెగలు కొన్ని కలిసిపోయాయి భరత తెగతో రాజీ వచ్చాయి మహాభారతంనాటికి కౌరవ వంశం ఏర్పడ్డది భరతుని వంశీకులను వీరు చెప్పుకున్నారు పురు వంశంలోనే కొంత కాలానికి కురుశ్రీ మణ అను రాజు తలెత్తాడు పురు కురు భరత తెగల సమ్మేళనం ఈ విధంగా జరిగింది

పురోహితుడు అంటే కేవలం మంత్రాలను చదివే వ్యక్తి కాదు ముందున నడిపించేవాడు మంత్రి సేనాని అంతరంగిక సచివుడు రాజుకు అన్ని విషయాలలో సలహా దాయడు, విశ్వామిత్ర వశిష్ఠుల పూర్వజన్మనాటి నుండి వైరాలాలు కొనసాగింది సుదాస్ కాలంనాటి విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని కాలం లోనూ, దశరథుని కాలం లోనూ మహాభారతయుద్ధం తర్వాత ఉక్షీణాదికి తరలిన ఆంధ్రతెగల పూర్వీకుడు గానూ ఎలా ఉండగలిగాడు

విశ్వామిత్రుడు వశిష్టుడు, వ్యాసుడు మొదలైన వారు సంస్కృతి సాహిత్యంలో వ్యక్తి మాత్రులుకారు ఒక గోత్రానికి సాంప్రదాయానికి మూలపురుషులు అవాక పర్వనామం

రాజులకు అణకువగానుండుతూ నమ్మకమైన సేవచేసిన సాంప్రదాయం వశిష్ఠుది అవుడవుకు రాజులను దిక్కరించి పాలద్వతులను చేసి కొత్తమార్గం తొక్కిన పురోహితుడు విశ్వామిత్ర సాంప్రదాయం.

దస్యులు అసురులు

దస్యుల వ్రస్తావన ఋగ్వేదంలో ఉంది వీరినే దాసులు అని కూడా పిలిచారు

వీరు పెద్ద నగరాలలో జీవించేవారు. వీరికి వృత్తి విద్యలు ఉంది నల్లగా ఉంటారు చాలా సంపన్నులు ఉంది వీరికి కొండరి పిల్లు శంబర ఇలివిత ధుని, చుమురి వీరిలో కిరాట కీకట, పుండాల, ప్రాణక వంటి తెగలున్నాయి

వీరికి దేవతలంటే (ఋగ్వేద దేవతలని అర్థం) విశ్వాసం లేదు వైదికకర్మలు లేవు

ఈ వర్ణనలన్నిటిని చూసినపుడు, హరప్ప నాగరికతను నిర్మించి, ఆర్యులను ప్రతిఘటించిన ద్రావిడజాతులనే ఋగ్వేదంలో దస్యులని వర్ణించినట్లు స్పష్టమౌతుంది

అసురులు అని మరొకమాట ఉంది అసిరియాలోని ఆర్యులకంటె ముందే వచ్చి భారతదేశంలో స్థిరపడిన అసీరియన్ తెగవారే అసురులు, రాక్షసులు అనే పేరు ఋగ్వేదంలో వినవస్తుంది ఇది ప్రత్యేకంగా ఒక తెగకు సంబంధించిన మాటకాదు తమ శత్రువులను దూషిస్తూ ఆర్యులు వాడిన విశేషణం

ఋగ్వేదంలోని వర్ణన లనుసరించి ఆర్యుల విస్తరణ ఇలా జరిగిందని చెప్పవచ్చు

వాయవ్య ప్రాంతంలో గాంధార పక్త, అలిన తిగలు, సింధు, పంజాబ్ ప్రాంతాలలో వరశు, కేకయ యదు తుర్వస తెగలు, బ్రహ్మావర్తనుని పిలవబడే గంగా యమునా ప్రాంతంలో భరత పూరు, సృంజయ తెగలు, దక్షిణ పంజాబ్‌లో మత్స్య, చేది తెగలు. వ్యాపించాయి ఈ తెగలలో కొన్ని మహాభారత గాథలో మనకు తిరిగి దర్శనమిస్తాయి.

ప్రముఖ పత్రికా రచయిత

★ జాన్ రీడ్ ★

ప్రపంచ గతినే మార్చి వేసిన అక్టోబరు మహా విప్లవం. వివిధ దేశాలలోని పత్రికా రచయితలను గ్రంథకర్తలను ఎంతగానో ఆకర్షించింది. విప్లవ దినాల్లో రష్యాను సందర్శించిన అమెరికన్ పత్రికా రచయితల్లో జాన్‌రీడ్ ఆల్బర్ట్‌రీస్ విలియమ్సు శ్రీమతి బెస్సీబీట్ అగ్రగణ్యులు. వీరు అక్టోబర్ విప్లవం యొక్కప్రాసస్త్యాన్ని గూర్చి వాస్తవిక దృక్పథంతో పెక్కు వ్యాసాలు గ్రంథాలు రాశారు

జాన్‌రీడ్ విశ్వవిద్యాలయ విద్యార్థి. అమెరికన్ సమాజంలో మౌలికమైనమార్పుల కోసం కృషి సల్పిన పత్రికా రచయిత గొప్పవాగ్మి అమెరికన్ కమ్యూనిస్టు పార్టీ స్థాపకుల్లో ఆయన ఒకడు.

1887లో ఒక ధనిక కుటుంబంలో రీడ్ జన్మించాడు, తన 23వ ఏట హార్వర్డ్ విశ్వ విద్యాలయంలో పట్టభద్రుడయ్యాడు అటుతరువాత ఉద్యోగాలకోసం అన్వేషించక వ్యాసరచనకు పూనుకొన్నాడు అమెరికా ఆర్థిక రంగంలోని అసమానతలను, సాంఘిక దురాచారాలను తీవ్రంగా విమర్శిస్తూ యువకుడైన రీడ్ పాఠకుల హృదయాలను కుదిపివేసే రూపంలో శక్తివంతమైన వ్యాసాలు రాశాడు

'ది మాసెస్ అనే పత్రికను 1913 లో రీడ్ విలేకరిగా కదిరాడు ఈ పత్రిక అమెరికన్ సమాజంలో మౌలికమైన మార్పుల కోసం కృషి చేస్తుండేది

శ్రీ నరేంద్రదేవ్

పత్రికా విలేకరిగా రీడ్ అత్యంత ప్రమాదకరమైన ప్రదేశాలనుసైతం ఉత్సాహంగా దర్శించుతుండేవాడు

బూర్జువా, పెట్టుబడిదారీ పాలనలకు వ్యతిరేకంగా మెక్సికన్ దేశభక్తుడు పాంచో వంటి పోరాటాలను జరిపారు. విప్లవ పోరాటాలను పిండు భోజనాలుగా అహ్వానించే రీడ్ వెంటనే మెక్సికో జేరి ఐదు మాసాలపాటు విప్లవకారులతో గడిపి 'మెక్సికన్ తిరుగుబాటు అనే గ్రంథాన్ని రాశాడు. ఈ గ్రంథంలో ఆయన విప్లవకారుల లక్ష్యాలను కొనియాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదుల దుండగ దుర్మార్గాలను (1916 లో అమెరికా మెక్సికోపై దాడి చేసింది) తీవ్రంగా విమర్శించాడు

మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో యూరపు ఖండంలో పత్రికా విలేకరిగా రీడ్ వ్యవహరించాడు ఆ రోజుల్లోనే అభ్యుదయ భావాలుగల అంతర్జాతీయవాదిగా ఆయన పరిణతిచెందాడు.

రీడ్ యూరప్ ఖండంలో వున్నరోజుల్లోనే రష్యాలో అక్టోబరు మహా విప్లవం తలెత్తింది విప్లవ శంఖారావం చెవిని పడిన వెంటనే అమితానందంతో ఆయన రష్యాకు కాలుపెట్టాడు విప్లవ దినాలలోను, అటు తరువాతను రష్యాలో జరిగిన ఎతి సంఘటనను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించాడు

వింటర్ పాలెస్‌ను విప్లవ దళాలు ముట్టడించిన సందర్భంలో దక్షకదళం వెంటరీడ్ వున్నాడు సోవియట్ల ద్వితీయ మహాసభకు ఆయన హాజరయ్యాడు. మాస్కో నగరంలో వివిధ తిరుగుబాటును ఆయన స్వయంగా చూశాడు

విప్లవ ప్రతీపాదకులైన సోషలిస్టు రివల్యూషనరీ పార్టీ వారు తరుణ సోషలిస్టు ప్రభుత్వంపై తిరుగుబాటు జరిపారు ఆ సందర్భంలో విదేశ మంత్రిత్వశాఖ కార్యాలయరక్షణను సాయుధ భటులతోపాటు రీడ్‌కూడా పూనుకున్నాడు ఆ విధంగా ప్రమాదంలో ఎదురవడంగా ఆవిర్భవించిన సోషలిస్టు ప్రభుత్వ రక్షణలో రీడ్ తనవంతు పాత్రను నిర్వహించాడు



అక్టోబరు విప్లవాన్ని జీర్ణించుకోలేక ప్రతిక్రమణం వహించిన రీడ్ అమహా విప్లవాన్నిగూర్చి ఒక గ్రంథం రాయకుండా ఎలా వుండగలడు? 'నవందాన్ని కుదిపివేసిన పది దినాలు' అనే పేరుతో ఆయన అక్టోబరు విప్లవ చరిత్రను రచించాడు ఈ గ్రంథం ప్రపంచవ్యాపితంగా మెప్పు పొందింది

ఈ గ్రంథం లక్షల ప్రతులతో ముద్రింపబడాలని అన్ని భాషలలోకి అనువదింపబడాలని నేను కోరుకున్నాను' అని లెనిన్ మహాశయుడుఅన్నాడంటే ఆ గ్రంథం ఎంత విశిష్టమైనదో వేరే చెప్పనవసరంలేదు.

1918 లో రీడ్ అమెరికాకు తిరిగి వెళ్ళాడు ఆ దేశంలో సోవియట్ యూనియనకు వ్యతిరేకంగా జరుగుతున్న విష ప్రచారాన్ని తీవ్రంగా ఎదుర్కొని సోవియట్‌కు సంబంధించిన వాస్తవ విషయాలను ప్రచారం చేశాడు అమెరికన్ కమ్యూనిస్టుపార్టి నిర్మాణానికి జరుగుతున్నప్రయత్నాల్లోనున్నాడు అటు తరువాత కొమింటర్న్ (అంతర్జాతీయ కమ్యూనిస్ట్ సంస్థ) కార్యనిర్వాహక సభ్యుడుగా ఎన్నికైనాడు

సోవియట్ యూనియన్‌ను మరొకసారి దర్శించాలని కోరికతో రీడ్ 1919 లో ఆ దేశం వెళ్లాడు, 1920 లో జరిగిన తూర్పు దేశాల ప్రజల మహాసభకు ఆయన హాజరై, మాస్కో తిరిగి వెళ్లుతూ పైపాయింట్స్ మార్గ మధ్యలోనే ఆయన మృతిచెందాడు ప్రపంచ వ్యాపితంగా వున్న కమ్యూనిస్టులు అభిమానాన్ని చూరగొన్న రీడ్ వయస్సు దక్షిపోయేనాటికి 33 సంవత్సరాలు మాత్రమే కామ్రేడ్ రీడ్ స్మృతిదేహాన్ని రెడ్ స్క్వేర్‌లో క్రెమ్లిన్ గోడప్రక్కన సమాధి చేశారు. రష్యన్ అమెరికన్ గ్రామికప్రజల మైత్రి చిహ్నంగా ఆయన సమాధి నిలచి వుంది

డాక్టరుగా ఉండండి !

పోస్టు ద్వారా హోమియో పతి చదివి M D H డిప్లొమా పొందండి. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి



HIND HOMEOPATHIC COLLEGE
(V A) Sonepat (Haryana)

SOVIET BOOKS

Devoted to the twenty fifth anniversary of the Victory over Fascism

★

The Soviet General Staff at War (1941-'45)

S M Shtemenko, General of the Army

pp. 400 — Rs. 5-00

The author was the cheif of the Operations Department of the General Headquarters during the war

In his memoirs he tells about the direction by the General Headquarters of strategic operations and military campaigns against Hitlerite Germany He gives an objective, well-illustrated account of the role played by the supreme Commander Stalin, his relations with other representatives of the General Headquarters and the front commanders He analyses individual operations, their sucesses and mistakes on the basis of numerous documents He speaks without equivocation about difficulties which the Soviet troops had to overcome at different stages of this grim war, unparalleled in human history. The book is well illustrated

★

YEAR OF VICTORY

I. Konev

pp 250 — Rs. 3-50

Here is the story, told by a man who saw the war with his own eyes, a general who knew every detail of every operation because it was his duty to carry them out

Postage extra *Order with :*

VISALAANDHRA PUBLISHING HOUSE,
Eluru Road Centre, VIJAYAWADA-2

VISALAANDHRA BOOK HOUSE,
Sultan Bazar, HYDERABAD

ADMA 1K



ఇంటి పనులు చేసే ఆటోమాటిక్ యంత్రం

'నరాలూ" "కండరాలూ"ఉన్న వింత యంత్రం ఒకటి బర్మింగ్‌హామ్‌లోని అస్టన్ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్నది 'ఆస్టాట్ 3' అని దీనిపేరు. మనిషి జంతువులూ చేస్తుకునే ఎద్దతిగా యంత్రాలు కూడా వివిధ పనులూ చేస్తుకునే పద్ధతులను గురించి ఎరిశోధనలలో యీ యంత్రాన్ని ఉపయోగించుతున్నారు.

ఈ యంత్రంలోని నరాలూ కండరాల వంటి అవయవాలన్నీ విద్యుద్శక్తితో పని చేస్తవి. నరాలనుంచి 100 సంకేతాలూ, కండరాలనుంచి 10 సంకేతాలూ వస్తవి. 'ఆస్టాట్ 3' యంత్రానికి కొన్ని వేల నరాలూ, కొన్ని వందల కండరాలూ ఉండే పెద్ద యంత్రానికి సమానాగా ఈ చిన్న యంత్రాన్ని నిర్మించారు.

ఒక శబ్దాన్ని లేదా మాటను ఏ విధంగా ఉచ్చరించినప్పటికీ ఒక మనిషి లేదా ఒక జంతువు గుర్తుపట్టే పద్ధతిని ఈ పరిశోధనలో కనిపెట్టగల మనుకోంటున్నారు అదే విధంగా పెలిఫోన్‌లో ఎంత అస్పష్టంగా ఒక మాటను ఉచ్చరించినా అమాటను ఏ విధంగా తెలుసుకోవగలుగుతున్నాము? ఈ తమాషా కనిపెట్టే ఉపాయ మేమీలేదు ప్రస్తుతం ఎట్టి అనుకూల పరిస్థితులైనా అధిగమించేట్టు సర్దుకోగల శక్తి మనిషికీ, జంతువులకూ ఉన్నవి కాబట్టి మనుషులకు జంతువులకూ యీ ప్రయోగాలు చెయ్యడం సాధ్యపడదు ఆటో యంత్రం బాగా ఉపయోగపడుతుంది ఇట్టి ప్రయోగాలకు ఇంటి పనులను చేసే పద్ధతులను నేర్చుకునే యంత్రాన్ని నిర్మించాలని కూడా ఆస్టన్ శాస్త్రవేత్తలు యత్నించుతున్నారు.

నేరపరిశోధనకు ఉపయోగపడే కొత్త పరికరం

81 అడుగుల కండూ 70 మక్కులూ, 88 నోళ్ళ ఫొటోగ్రాఫ్‌ల నుంచి నేరస్థుని ఫొటోగ్రాఫ్‌ను తయారు చేసేందుకు ఉపయోగపడే కొత్త పరికరాన్ని బ్రిటన్‌లో తయారు చేశారు

లండన్‌లో యిటీవల జరిగిన ఒక ప్రదర్శనలో యీ పరికరాన్ని చూపించారు. ఈ పరికరం పేరు ఫొటోఫిట్ రికరకాల ముఖాల ఫొటోగ్రాఫ్‌లను ఈ పరికరం ఉపయోగించుకుంది మొత్తం 5 400 మిలియన్ ముఖాలను ఉపయోగించుతుంది దీని ఖరీదు పౌ 80 ఇది చాలా ప్రయోగసమయిన కొత్త పరికరమని బ్రిటన్ దేశ వ్యవహారాల శాఖ ప్రకటించింది ఈ పరికరాన్ని త్రీ డ్యాక్యు హ్రెని కనిపెట్టారు.

సమాజం నిస్సందేహంగా బాగుపడుతుంది మీకు వాహ్యాత్మిక శుభాకాంక్షలు

జ్యోత్స్న

రామారావు అక్షరాన్నిచదువుకున్నాడు. జ్యోత్స్న భావాలు అతనిని ఆకట్టుకున్నాయి నిజ జీవితంలో తాను చెప్పిన సత్యాలకు అనుగుణంగా కట్టుబడే యువతిగా అతనికి తోచింది తనకు ఎన్నాళ్ళుగానో గూడు కట్టుకున్న కోరికను స్వయంగా తాను వెళ్ళి అపేక్షతో కలిసి మాట్లాడాలి అనిపిస్తుంది అనిపించి తను నిస్సందేహంగా వెళ్ళాడటానికి సిద్ధంగా వున్నాడు

మరుసటిరోజు ఆదివారం రామారావు తరకిష్టమైన వైట్ జెర్సీన్ పట్టుమీద వైట్ పాంట్ టక్ చేసుకున్నాడు నాలుగైదు టి శరీరంమీద ధరన వస్త్రాలు. క్రొత్తగా నున్నం కొట్టిన గడ్డానికి పౌడర్ లైట్ కాంతిలో మెరుస్తున్నాయి అద్దంముందు అరగంట సేపు మేకప్ చేసుకున్నాడు

ఇదొక రకంగా పెళ్ళిచూపులాంటిది అయితే తాను పెళ్ళికూతురితో ముందుగా మాట పరవతైనా తలియ జేయలేదు ఇది న్యాయమైనా అనిపించింది అయినా నర ప్రయిజ్ విజిట్‌లో ఏదో ఆనందముంది తలవని తలంపుగా వెళ్ళటంలోనే 'ఎవరండీ మీరు ? " అంటుంది జ్యోత్స్న నన్ను నేను పరిచయం చేసుకుంటాను, ఆశ్చర్యం, సంభ్రమం మిశ్రమైన గొంతులో 'రండీ, రండీ' అని ఆహ్వానిస్తుంది మెత్తని సోఫా మీద నమం వాళ్ళు యిష్టాగోష్ఠి మాట్లాడుతూ సందర్భాన్ని చూచి పెండ్లి విషయం ప్రస్తావిసాను . ఇలా తీయని హృదయాలు పూలాంచుకొంటూ బొబ్బిలి ఇష్టాంతు చేసుకున్నాడు.

ఐస్క్రీం బయలుదేరటానికి సిద్ధంగావుంది అక్కడేవున్న బడీ ప్రయాణంలో కాలక్షేపానికి వీళ్ళకొన ఇస్కున్నాడు. ఒకసారి ముఖచిత్రం దగ్గరనుంచి చివరిదాకా వ్రతిక పేజీలు తిరగవేశారు ఓ కథమీద దృష్టి ఎడింది తమవుతున్నాడు చాలా ఆసక్తి దాయకంగా వుంది ఎవరో వ్యక్తి తనలాగే ఓ రకమైన తిని ఆలోచిస్తాడు, ప్రేమించి పెళ్ళి చేసుకోవాలని కాంక్షిస్తాడు కాని చివరకు ఆ అమ్మాయి రవమ్మతి కాదు వాళ్ళన్నయ్య ఆ అమ్మాయిపేర కథను రాస్తున్న సత్యం ఆ అమ్మాయి అతనికి చెప్పకుంది. అన్నయ్య నిజం తెలుస్తుంది అయినా అతను ఆ అమ్మాయి పెళ్ళి చేసుకుంటానంటాడు. ఆ అమ్మాయి సర్వియారిటీకి స్లిప్ అయి

ఈ కథ చదివి ఒక్కసారి షాక్ తిన్నాడు రామారావు కొంచెసేపు తనకథలాంటి విపత్కర పరిస్థితి ఎదురవదు కదా? మళ్ళీ యీ ఆలోచన వచ్చినందుకు తన్ను తానే సంబరాలుచేసుకున్నాడు. ఎక్కడో ఏదో జరిగిందని తను శంకించడం పొరపాటు తనకు ఆ అమ్మాయికి మధ్య నడచిన వుత్తరాల తీరుబట్టే ఆ రాసేది స్త్రీ అని స్పష్టంగా తెలస్తోంది. తన ఆలోచనలకు తనకే నవ్వొచ్చింది

ఈ ఆలోచనలో బస్సు శ్రీకాకుళం స్టాండుకు చేరినట్లు కూడా తెలియలేదు

* * *

సాయంత్రం నీరెండ శరీరానికి ఎంతో ఉత్తేజాన్ని కలిగిస్తోంది సెంట్రల్‌కి రిక్షా కట్టించుకున్నాడు హోటల్ ద్వారకలో ముఖం కడుక్కుని కాసి పట్టు పట్టి తర్వాత కొన్ని ప్రయాణం నుంచి రిలీఫ్ కలిగింది

రిక్షా కట్టించుకుని న్యూ కాలనీ వైపు బయలు దేరాను తీరా బయలుదేరాడేగాని మనసంతా సందేహాలతో నిండిపోయి ఉంటుంది. తనకూ తను సరి తనమా చేసుకోవటం బాగుంటుందా? మళ్ళీ వెళ్ళకు పెళ్ళిలోతేలో? అయినా యింత దూరం వచ్చి వెళ్ళకు పెళ్ళిలోవటం నిజాల లక్షణం కాదనుకున్నాడు అయినా తాను చేయని అపరాధం చేయనోపటంలేదు ఎరిశమాన్ని ఎరిశమంతో మడిపేస్తు లోతున్నాడు, ఇందులో అనౌచిత్యం చేసుకొనాల్సిందేమీలేదు

హ్యూ కాలనీలో రెండతస్తుల మేడ చుట్టూ కాంపౌండ్‌వాల్ వాల్‌మీద జ్యోత్స్న ఎం ఎ బోర్డు ఎండి, రిక్షాదిగి, రిక్షావాడికి డబ్బులిచ్చి కాంపౌండ్ గేటు తీసుకొని లోపలికి వెళ్లి తలుపుదగ్గర కాలింగ్ బెల్ నొక్కాడు

ఓ ముప్పయి ఏళ్ళ అమ్మాయి దుమ్ము కొట్టుకున్న ఒంటితో, మసిగడ్డలతో తలుపు తీసింది 'పనిమనిషి కాబోలు' అనుకున్నాడు.

'ఓకోసం వచ్చారు ?'

'మీ అమ్మగారున్నారా ?"

'కూర్చోండి బాబూ పిలుస్తాను'

పనిమనిషి గబగబ మెట్లెక్కి మేడమీదకు వెళ్ళింది

హాలంతా తీర్చిదిద్దినట్లు అలంకరించబడి వుంది అందంగా అమర్చిన సోఫాలు అతిథులను ఎంతో సేవ కూర్చోబెట్టబట్టుగా పున్నాయి హాల్లో గోడలకు ఫ్రేమ్‌కట్టించిన ఎటాలు రామారావు దృష్టిని ఆకర్షించాయి. వరుసగా సటాలవంక దృష్టిని ఘరలించాయి. రవి యిత్రి జ్యోత్స్న ఎన్నో సభలకు వెళ్ళిన సందర్భంలో తీసిన ఫొటోలు సన్మానం బోలా ప్రముఖ రచయిత్రులందరు కలసి తీయించుకున్న గ్రూపు ఫొటో ఆతని హృదయం సుగంధ పరిమళ భరితమైన పుష్పాలవనంలో విహరించినట్లుంది

రామారావు సోఫాలో కూర్చుని కూర్చుంటాకి అవకాశిస్తూ వుంటే ఓ యాభై యేళ్ళ స్త్రీ మేడమెట్లు దిగుతూ రామారావును ఆశ్చర్యంగా పరిశీలించింది అప్పుడు జ్యోత్స్న లాగుంది అనుకున్నాడు. జ్యోత్స్న తనకుపంపిన ఫొటోకి యీ రూపానికి అంతగా తేడాలేదు వయసూ తప్ప. మంచి మేకప్ ఆర్టిస్టు ఇరవైఏళ్ళ అమ్మాయిని తల్లి పాత్రకు మేకప్ చేసినట్లుంది జ్యోత్స్న తల్లి అయివుంటుంది అనుకున్నాడు మనసులో.

సభ్యత పుట్టి పడేటట్లుగా "నమస్కారమండీ !' అన్నాడు.

ఆవిడ ప్రతి నమస్కారం చేస్తూ "మీ పేరు తెలుసుకోవచ్చునా ?'

రామారావు మీ అమ్మాయి నా గురించి చెప్పేవుంటుందనుకుంటాను మీ అమ్మాయి రచనలంటే నాకు చాలా యిష్టం అండీ. అయినా యిలాంటివి వ్యక్తంచేయకూడదనుకోండి . మొహమాటపడుతూ అన్నాడు తను చేస్తున్న వుద్యోగం, తదితర వివరాలు గబగబ చెప్పేశాడు

ఇంకా జ్యోత్స్న రాలేదేమిటా అని చుట్టూ వేయి కన్నులతో వీక్షిస్తున్నాడు.

నా గురించి మీకు మీ అమ్మాయి అంతా చెప్పే వ